క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇద్దరు విద్యార్థినులు



పాన్‌గల్: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాన్‌గల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల జీహెచ్‌ఎం విజయలక్ష్మి, పీడీ శ్యామల శుక్రవారం తెలిపారు. పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు సాయిపూజ, శృతి జూనియర్ విభాగంలో ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి విద్యార్థినులు ఎంపికపై పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



పాన్‌గల్: కళాశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పాన్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల్‌రావు అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల–అధ్యాపకుల (పీటీఎం)సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు ప్రతి నిత్యం తమ పిల్లలు కళాశాలకు రెగ్యులర్‌గా హాజరయ్యేలా చూస్తూ, విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



ఆత్మకూర్: విద్యార్థులు బాగాచదివి మంచి ఫలితాలను సాధించాలని దేశం గర్వించేస్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గురువులకు, తమ ఊరికి గొప్ప పేరును తీసుకురావాలని ప్రిన్సిపాల్ సైదులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్‌డేను నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యవర్ధన్‌రెడ్డి, టీజే విశ్వేశ్వర్, జమ్మన్న, రాఘవేందర్‌రావు, శ్వేత, వీణ, లలితమ్మ, ఏకే కురుమూర్తి, చైతన్యరాణి, పావని, సునీల్‌రెడ్డి, రాఘవేంద్ర, రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు



వనపర్తి రూరల్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని భవాని సేన యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ దివ్య, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, దుర్గాప్రసాద్ భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్యశిబిరాలు



వీపనగండ్ల: పీహెచ్‌సీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పలువురు రోగులను వైద్యాధికారులు పరిశీలించారు. స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఈఎన్‌టీ డాక్టర్ మధు చక్రవర్తి ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు సంబంధించిన రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజశేఖర్, పలువురు ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పాన్‌గల్: స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పీహెచ్‌సీలో వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్థోపెడిక్ వైద్యులు డా.నవీన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించినట్లు డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి హాజరైన 65మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగు.. భలే బాగు



వీపనగండ్ల నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్న ఆయిల్‌పాం గెలలు

- వీపనగండ్ల మండలంలో 543 ఎకరాల్లో సాగు
- ఎకరానికి రూ.50,918 సబ్సిడీ
- టన్నుకు రూ.13,500 మద్దతు ధర

వీపనగండ్ల: వరి పంటకు బదులుగా ఆయిల్‌పాం తోటలను సాగు చేసుకోవాలని ఉద్యానవనశాఖ అధికారులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఒకే పంట వేసుకోవడం వల్ల దిగుబడులు తగ్గిపోతాయని, ఆయిల్ పాం సాగు మూడేళ్లు గడిచినా.. వెంటనే పంట కోతకు వస్తుందని ప్రభుత్వం కూడా మొక్క కొనుగోలు మొదలుకుని పంట చేతికి వచ్చే వరకు సబ్సిడీ రూపేనా ప్రోత్సాహకాలను అందిస్తోంది. దీంతో మండలంలో పలువురు రైతుల నుంచి పంటను తీసుకుని మార్కెట్ ధరలను చెల్లిస్తున్నారు.



వీపనగండ్లలో కొనుగోలు పత్రాలను అందుకున్న ఆయిల్‌పాం రైతులు

మండలంలో 543 ఎకరాల్లో సాగు..

మండలంలోని వివిధ గ్రామాల్లో 160 మంది రైతులు 543 ఎకరాల్లో ఆయిల్‌పాం తోటలను సాగు చేస్తున్నారు. బొల్లారంలో 15మంది 34ఎకరాలు, గోపల్‌దిన్నెలో 5మంది 23ఎకరాలు, గోవర్ధనగిరిలో 27మంది 79ఎకరాలు, కల్వరాళ్లలో 26మంది 110ఎకరాలు, కొర్లకుంటలో నలుగురు 8ఎకరాలు, పుల్గర్‌చర్లలో ఇద్దరు 5ఎకరాలు, సంపత్ రావుపల్లిలో 25 మంది 75ఎకరాలు, సంగినేనిపల్లిలో 6గురు 18 ఎకరాలు, తూంకుంటలో 31మంది 121 ఎకరాలు, వీపనగండ్లలో 19 మంది 66 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

ఎకరాకు రూ.50,918 సబ్సిడీ..

ఆయిల్‌పాం పంటలను సాగు చేస్తున్న రైతులను ఆదుకునేందకు ప్రభుత్వం రూ.50,918 సబ్సిడీని అందిస్తుంది. ఒక మొక్క రూ.193 విలువ కాగా రూ.173లను సబ్సిడీ రూపంలో అందిస్తుంది. రైతు రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి సబ్సిడీని 50ఎకరాల వరకు అందిస్తుంది. అలాగే ఎకరాకు మొక్కల కొనుగోలు కోసం రూ.11,600, మొదటి సంవత్సరం తోట నిర్వహణ, అంతర్‌పంటల నిర్వహణ కోసం రూ.4,200లు, బిందుసేద్యం పరికరాల కోసం రూ.22,518 , రెండో సంవత్సరం తోటల నిర్వహణ కోసం రూ.4,200, మూడో సంవత్సరం అంతరపంటల సాగుకోసం రూ.4,200, 4వ సంవత్సరం మరో రూ.4,200ను సబ్సిడీ రూపంలో అందిస్తుంది. బిందుసేద్యం పరికాల కోసం 80 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీని 12.5 ఎకరాల వరకు అందిస్తుంది.

పంట సాగుపై విస్తృత ప్రచారం..

ఆయిల్‌పాం తోటల సాగును విస్తృత పరిచేందుకు వివిధ కంపెనీల ప్రతినిధులను రైతుల వద్దకు తీసుకొచ్చి పంటల కొనుగోళ్లపై రైతులకు నమ్మకాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం టన్నుకు రూ.13500 మద్దతు ధర అందిస్తుందని అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

అధికారుల సూచనలు పాటించాలి



ఆయిల్‌పాం సాగులో అధికారుల సూచనలు పాటించడంతో అధిక దిగుబడులు సాధించవచ్చు. 5.5 ఎకరాల్లో సాగు చేశాను. ఈ సంవత్సరమే పంటకోతకు వచ్చింది. మద్దతుధర కంటే మార్కెట్‌లో అధికరేటు లభిస్తుంది.

– పల్ల ధర్మారెడ్డి, రైతు, వీపనగండ్ల

మార్కెట్ కంటే మంచి రేటు వస్తుంది



ఆయిల్‌పాం దిగుబడులు బహిరంగ మార్కెట్‌లో టన్నుకు రూ.18వేలు లభిస్తుంది. 6 ఎకరాల్లో పంటను సాగు చేశాను. పంట గెలలను విక్రయించడం ద్వారా నెలకు మూడుసార్లు గెలలను కోయడం వల్ల ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.1.50లక్షల వరకు సంపాదించుకోవచ్చు.

– కొండా బ్రహ్మానందరెడ్డి, రైతు తూంకుంట

ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పాం సాగుచేయాలి



రైతులు వరిపంటకు బదులుగా ఆయిల్‌పాం తోటలను సాగు చేసుకోవడం వల్ల అధిక లాభాలను ఆర్జించవచ్చు. పంట ప్రారంభ దశ నుంచి కోతకు వచ్చే దశ వరకు పంట సహాయంతో పాటు సబ్సిడీ, బిందుసేద్యం పరికరాలను కూడా అందజేస్తుంది.

– కృష్ణ, మండల ఉద్యానవశాఖ అధికారి వీపనగండ్ల

దంచి కొడుతున్న వానలు



ఖిల్లాఘనపురం బ్రిడ్జి దగ్గర పారుతున్న పెద్ద వాగు

ఖిల్లాఘనపురం: మండలంలో శుక్రవారం జోరు వాన కురిసింది. గురువారం మధ్యరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వాన కురుస్తునే ఉంది. శుక్రవారం రాత్రి వరకు వాన పడుతూనే ఉంది. ఎడతెరిపి లేకుండా వాన కురుస్తుండటంతో జనజీవనం స్తంభించింది. ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పలు గ్రామాలను కలుపుతు పారే పెద్ద వాగులో నిన్నటివరకు తక్కువ నీళ్లు పారాయి.

పాన్‌గల్: మండలంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన తుపాన్ వర్షం రోజంతా ఎడతెరపిలేకుండా కురుస్తుండటంతో చెరువు, కుంటలు అలుగు పారుతున్నాయి. మండలంలో 26 మీ.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

కూలిన పెంకుటిల్లు

అమరచింత: మండలంలోని కొంకన్వానిపల్లే గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గంజి మాణిక్యమ్మకు చెందిన పెంకుటిల్లు శుక్రవారం కూలింది. శుక్రవారం వంటగదిలో పనులు చేస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలింది.

ఆత్మకూర్: గత రెండు రోజులుగా వర్షాలు దంచికొడుతుండడంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. దీంతో గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా కాకపోవడంతో అధికారుల తీరుపై విస్తుపోతున్నారు. గాంధీచౌక్‌లో వర్షపునీరు భారీగా చేరడంతో వాహనదారులు డ్రైనేజీలోపడి గాయాలపాలయ్యారు. శ్రీనివాసకాలనీలో కావలిశ్రీను ఇళ్లు పైకప్పు కూలిపోయింది. పాత నివాస గృహాల్లో ఉండకూడదని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తహసీల్దార్ చాంద్‌పాషా, కమిషనర్ శశిధర్, మార్కెట్‌చైర్మన్ రహ్మతుల్లా, సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ విజ్ఞప్తి చేశారు.



అమరచింతలో కూలిన పెంకుటిల్లు

సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

వనపర్తి: సాంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన జిల్లాలో బతుకమ్మ సంబరాలు వాడవాడల ఘనంగా నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సందర్శించారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమకు పూజలు చేసారు. మహిళా ఉద్యోగులు బొడ్డెమ్మలు వేసిన ఆటలు ఎంతో ఆకర్షించాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.ఖీమ్యానాయక్, డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు వైద్యులు సాయినాథ్, శ్రీనివాసులు, పరిమళ, రియాశ్రీ, వైద్యమహిళా సిబ్బంది పాల్గొన్నారు.

వీరవనిత చాకలి ఐలమ్మ



కొత్తకోటలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, రజకసంఘం నాయకులు



వనపర్తిలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూర్‌లో..

కొత్తకోట రూరల్: తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతిని కాంగ్రెస్, రజక సంఘం నాయకులు నిర్వహించారు. పట్టణంలో బాలిక ఉన్నతపాఠశాల సమీపంలో ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, పి.కృష్ణారెడ్డి, ఎన్‌జె.బోయేజ్, శ్రీనివాస్‌రెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, సంద వెంకటేష్, రజకసంఘం నాయకులు ఉన్నారు. కాగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు రజకసంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌జే బోయేజ్, బాదం వెంకటేశ్వర్లు, సుభాష్, వార్డెన్ సంతోష్‌కుమార్, ఆర్మీ బాలస్వామి, లక్ష్మయ్య, చంద్రయ్య, రాములు యాదవ్, ఆంజనేయులు, నాగరాజు, బాలరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్: వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు మరువలేనివని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. శుక్రవారం రాజాగారి బంగ్లాలో మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, బీసీ, ఎస్సీ, ఎస్టీసంఘం నాయకుడు నాగరాజు, రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య, గాయకుడు కురుమయ్య, సీపీఎం నాయకుడు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: భూమికోసం భుక్తికోసం దొరలను ఎదిరించిన వీరనారి ఐలమ్మ అని మార్కెట్‌చైర్మన్ రహ్మతుల్లా, కమిషనర్ శశిధర్ అన్నారు. పురపాలికలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరమేష్, శ్రీను, తులసిరాజ్, రఫీ, షాలం, సాయిరాఘవ, దామోదర్, నాగేష్ పాల్గొన్నారు.

విక్రయానికి మునగ మొక్కలు

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాలలో రైతులు నాటుకోవడానికి మునగ మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. 30 రోజుల వయసుకు వచ్చిన మొక్కలు కాయల కోసం, ఆకు కోసం వాణిజ్యంగా సాగు చేసుకోవచ్చన్నారు. పెరట్లో, మిద్దెతోటల్లో పెంచుకోవచ్చన్నారు. మొక్కధర రూ.30 ఉందన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన



నిరసన తెలుపుతున్న భగీరథ కార్మికులు

వీపనగండ్ల: 5 నెలలుగా రావాల్సిన పెండింగ్ వేతనాల డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ.. శుక్రవారం గోపల్‌దిన్నె ఫిల్టర్‌బెడ్స్ వద్ద మిషన్‌భగీరథ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. చల్లా కంపెనీలో పనిచేస్తున్న తమకు జీతాలు ఇప్పించాలని కోరిన కంపెనీ వారు స్పందించడం లేదని అందుకు నిరసనగా ధర్నా చేపట్టామని మిషన్ భగీరథ కార్మికులు తెలిపారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కో కన్వీనర్ ఆశన్న అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత ఎస్ఈ వెంకట్రాములు, డీఈ అమీత్‌కుమార్ కార్మికులతో మాట్లాడుతూ.. వేతనాలను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు బత్తుల రాముడు, లోకనాయుడు, వెంకటయ్య, మహేశ్, రాఘవేందర్, రవి, నరేష్, కురుమూర్తి, శేఖర్, మౌలాలి పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు

ఆత్మకూర్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, తులసిరాజ్, శ్రీను అందజేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో తిప్డంపల్లి గ్రామానికి చెందిన 17మందికి మంజూరు పత్రాలను అందజేశారు. మంత్రి వాకిటి శ్రీహరి కృషి ఫలితంగానే ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాద్, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, నాయకులు రఫీ, షాలం, సాయిరాఘవ, దామోదర్, నాగేష్, మహేష్, అశోక్, కరన్‌లాల్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.




ఇళ్ల మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

అభ్యంతరాలు తెలపాలి

గోపాల్‌పేట: భూమి కొనుగోలు చేసిన వారు అభ్యంతరాలు ఉంటే తెలుపాలని తహసీల్దార్ పాండునాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 12.10.2020 నుంచి 10.11.2020 ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నవారికి జీపీఓ ద్వారా నోటీసులు ఇప్పటికే పంపించామన్నారు. అభ్యంతరాలు ఉన్న వారు నేడు తహసీల్దార్ కార్యాలయంలో లేదంటే కలెక్టర్ కార్యాలయంలో అభ్యంతరాలు తెలుపాలని కోరారు.



ఆత్మకూర్ వాసవీమాత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆత్మకూర్‌లో స్వర్ణకారుల ఆధ్వర్యంలో రూ.50లక్షలతో అలంకరించిన భక్తులు



కొత్తకోట భవానీమాత ఆలయంలో మహాలక్ష్మిగా

ధనలక్ష్మిగా అమ్మవారు

సాక్షి, నెట్‌వర్క్: వనపర్తి రూరల్: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా చిట్యాల శివాలాయం , అచ్చుతాపురం ఆంజనేయస్వామి ఆలయ మండపంలో శుక్రవారం అమ్మవారిని లక్ష్మీదేవి అలంకరణలో పూజలు చేశారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని కన్యాకాపరమేశ్వరి, శ్రీరంగాపురం మండలంలో పలు గ్రామాల్లోని మండపాల్లో ధనలక్ష్మీదేవి అలంకరణతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద అన్నప్రసాదవితరణ చేశారు.

- **అమరచింత:** మండలంలో భవానిమాతను లక్ష్మీదేవీగా భక్తులు అలంకరించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో రూ.35లక్షల6వేలతో అలంకరించారు. విఘ్నేశ్వర భవానినగర్ అమ్మవారిని రూ.3,51,000, శ్రీకాళికాలయంలో అమ్మవారిని రూ.7,86,051 ధనలక్ష్మి అవతారంలో పూజలు నిర్వహించారు.
- **పాన్‌గల్:** మండలకేంద్రంతో పాటు మాందాపూర్, కేతేపల్లి, అన్నారం, రాయినిపల్లి, తెల్లరాళ్లపల్లి, గోప్లాపూర్‌లో లక్ష్మీదేవీగా అలంకరించారు. కేతేపల్లి కన్యాకపరమేశ్వరీ ఆలయంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రూ.3.50లక్షలతో అలంకరించి పూజలు నిర్వహించారు.
- **ఖిల్లాఘనపురం:** మండలంలో ఖిల్లాఘనపురం, పర్వతాపురం, మామిడిమాడ, మానాజీపేట, ఉప్పరిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం లక్ష్మీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేశామని నిర్వాహకులు మధు తెలిపారు.
- **కొత్తకోటరూరల్:** మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులో దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో జ్ఞానాంబికాదేవి అన్నపూర్ణాదేవిగా భక్తులు అలంకరించారు. భవానిమాత ఆలయంలో మహాలక్ష్మీదేవిగా అలంకరించారు.
- **ఆత్మకూర్:** పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి, కేశవస్వామి ఆలయాల ఆవరణలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రూ.50లక్షల కరెన్సీనోట్లతో అలంకరించారు, కన్యకాపరమేశ్వరి, బాలబ్రహ్మేశ్వరస్వామి , కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయంలో, వాల్మీకినగర్‌లో, బీసీ కాలనీలో మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు.



అమరచింత కాళికాలయంలో రూ.7,86,051 లక్షలతో అలంకరణ..



అమరచింత భవానినగర్‌లో రూ.3.51లక్షలతో



చిట్యాల శివాలయం దగ్గర లక్ష్మీదేవి అమ్మవారు



అమరచింత వెంకటేశ్వరఆలయంలో రూ.35,06,535 లక్షలతో..



ఖిల్లాఘనపురంలో లక్ష్మీదేవిగా..



అచ్చుతాపురంలో లక్ష్మీదేవిగా..



ఆత్మకూర్‌లో హోమంలో పాల్గొన్న భక్తులు